నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | NAGARKURNOOL | పేజీలు PAGES : 12




బీఆర్ఎస్ నాయకుల సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న విప్ గువ్వల బాలరాజు

# గోదల్ టు శ్రీశైలం

- విప్ గువ్వల గెలుపే లక్ష్యంగా నేతల సైకిల్ యాత్ర
- ప్రారంభించిన ప్రభుత్వ విప్, అచ్చంఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు
- బల్మూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

8

# ఆమెదే పైచేయి..

## ఉమ్మడి జిల్లాలో 15,28,661 మంది మహిళా ఓటర్లు

- మొత్తం 30,53,863 మంది..
- పెరిగిన ఓటర్లు.. వనపర్తిలో అత్యధికం
- ఐదేండ్లలో పెరిగిన సంఖ్య 93 వేలు
- గతానికిమించి పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఫలితమిచ్చిన ఓటరు నమోదు
- ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు

- ఉమ్మడి జిల్లాలో చెక్‌పోస్టుల ఏర్పాటు
- సరిహద్దులో నిఘా ముమ్మరం
- ఎన్నికల ఏర్పాట్లలో అధికారుల బిజీ

ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను వెల్లడించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30,53,863 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 15,28,661 మంది, పురుషులు 15,25,132 మందితోపాటు ట్రాన్స్‌జెండర్లు 69 మంది ఉన్నారు. 18 ఏండ్లు నిండిన వారంతా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడంతో ఐదేండ్లతో పోలిస్తే వారి సంఖ్య 93 వేల వరకు పెరిగింది. వనపర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 2,65,622 మంది ఉండగా.. జడ్చర్లలో అత్యల్పంగా 2,12,395 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదు కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడంతో ఫలితమిచ్చాయి. అలాగే గతానికిమించి పోలింగ్ బూతులు ఏర్పాటయ్యాయి. ఇబ్బందులు తలెత్తకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈవీఎంలపై అవగాహన కల్పించారు. పోలింగ్‌కు సరిగ్గా 48 రోజుల సమయం ఉండడంతో ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల నియమావళిని కలెక్టర్లు వివరించారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, తనిఖీ బృందాలు చెకింగ్ ప్రారంభించాయి. నగదు, మద్యం తరలించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సెంటర్ స్ప్రెడ్‌లో..

### నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| నారాయణపేట | 1,12,697 | 1,14,668 | 2 | 2,27,367 |
| మహబూబ్‌నగర్ | 1,21,397 | 1,21,960 | 10 | 2,43,367 |
| జడ్చర్ల | 1,06,922 | 1,05,469 | 4 | 2,12,395 |
| దేవరకద్ర | 1,13,528 | 1,14,556 | 0 | 2,28,084 |
| మక్తల్ | 1,17,576 | 1,21,009 | 1 | 2,38,586 |
| వనపర్తి | 1,32,971 | 1,32,644 | 7 | 2,65,622 |
| గద్వాల | 1,24,763 | 1,29,096 | 10 | 2,53,869 |
| అలంపూర్ | 1,16,989 | 1,19,080 | 7 | 2,36,076 |
| నాగర్‌కర్నూల్ | 1,12,657 | 1,11,971 | 3 | 2,24,631 |
| అచ్చంపేట | 1,17,393 | 1,13, 250 | 2 | 2,33,565 |
| కల్వకుర్తి | 1,17,393 | 1,13,250 | 7 | 2,30,650 |
| కొల్లాపూర్ | 1,16,975 | 1,12,420 | 4 | 2,29,399 |
| కొడంగల్ | 1,14,140 | 1,16,099 | 12 | 2,30,251 |
| **మొత్తం** | **15, 25,132** | **15,28, 661** | **69** | **30,53,863** |





అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్(ఫైల్)

# ఎన్నికలకు సన్నద్ధం

- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- నియమావళిపై పార్టీలకు అవగాహన
- బ్యానర్లు, ఫ్లెక్సీల తొలగింపు
- ఫిర్యాదులపై తక్షణ చర్యలకు ఏర్పాట్లు
- నిర్వహణకు పకడ్బందీగా కార్యాచరణ
- నగదు, మద్యం పంపిణీపై ప్రత్యేక నిఘా
- ఇకపై ఎన్నికల అధికారులచే పర్యవేక్షణ

సెంటర్ స్ప్రెడ్‌లో..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. నవంబర్ 30న ఎన్నికలు జరగనుండటంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిపేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొంటున్నారు. ఈనెల 9వ తేదీ నుంచి కోడ్ అమలులోకి రాగా.. రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించడంతోపాటు ఓటింగ్ నమోదు, పోలింగ్ నిర్వహణకు అవసరమైన అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సిబ్బంది నియామకాలతోపాటు నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు.

- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)

# కర్నెతండా లిఫ్ట్ పంపులు సిద్ధం

- మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మోటర్లను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

8



మోటర్లను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు